# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 14, డిసెంబర్ 2025


## ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలి

**✼ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్‌కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం బోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకురావాలని, చివరి సమయంలో గందరగోళం లేకుండా నిర్ణిత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండకూడదు




**✼ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ పట్టణం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బ ంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభి ంచి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాల ను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**✣ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

మంచిర్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి, ధర్మారం 04 మండలాలలో 73, గ్రామపంచాయతీలు.97.పోలింగ్ కేంద్రాలలో, 684 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. బెల్లంపల్లి, కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, మిగతా 2లో..



## అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం

**★ జిల్లా ఎస్పీ నితిక పంత్ ★ ఎన్నికల నేపథ్యంలో మండలాల వ్యాప్తంగా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు**



కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగే గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో మండలాల వ్యాప్తంగా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించడం మిగతా 2లో..

## అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**✶ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ✶ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రేగులగూడ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీలో చేరిక**

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని రేగులగూడ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం రేగులగూడ సర్పంచ్‌గా సుశీలభాయి, ఉప సర్పంచ్‌గా సోయం లచ్చు,మరో ఐదుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా మిగతా 2లో..



# శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వేమనపల్లి 07 మండలాలలో.114. గ్రామపంచాయతీలు, 112.... పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680... మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు1161. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు,519 కలవని,రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, డీసీపీ 02 , ఏసీపీ 07, సీఐలు 30, ఎస్ఐలు 95, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు 270, కానిస్టేబుళ్లు 520, హోం గార్డులు 240, ఆర్మ్‌డ్ సిబ్బంది 190, క్యూ ఆర్ టి, టీమ్స్ 32,రూట్ మొబైల్ పార్టీలు 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని,ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశామని, చెక్ పోస్టులను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశామని,ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని,ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి అని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉపసర్పంచ్ ఇతర వార్డు సభ్యులందరికి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రేగులగూడ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులతో పాటు ప్రపంచ దేశాల్లో పని చేస్తున్న ఎన్జివోల సహాయం కూడా తీసుకొని ఆదర్శ గ్రామపంచాయితీగా తీర్చిదిద్దుతామని మాటిచ్చారు. గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు, గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో వారంతా బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లున్న తెలిపారు. సిర్పూర్ మార్పే నా ధ్యేయంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇసుక,కలప,భూ దందాల వంటివి నాకు లేవని నేను కేవలం సిర్పూర్ ప్రజల అభివృద్ధి కోసమే వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యమకారులు,సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, వసాకె హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ విటిసిలో రక్షణ పక్షోత్సవాలు

నస్పూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ వృత్తి శిక్షణ కేంద్రంలో శనివారం 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓటు జీఎం ఎన్. సత్యనారాయణ, కమిటీ కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విటిసి ద్వారా ఉద్యోగులకు రక్షణ సూత్రాలను నేర్పిస్తూ, ప్రమాదరహిత ఉత్పత్తిని సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు చేసిన సీపీఆర్ ప్రదర్శన, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విటిసి మేనేజర్ కమ్రురుద్దీన్, కమిటీ సభ్యులు, వృత్తి శిక్షణ కేంద్రం ఏటీఓ రామ్ రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగార్డెన్ శివాలయంలో బాల్క సుమన్ ప్రత్యేక పూజలు

రామకృష్ణాపూర్, డిసెంబర్ 13,ప్రభాతవార్త



బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎం.ఎల్.ఏ బాల్క సుమన్ శనివారం గద్దెరాగడిలోని అమ్మ గార్డెన్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. డాక్టర్ రాజా రమేష్, మాజీ కౌన్సిలర్‌లు పారుపెల్లి తిరుపతి, పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, నాయకులు రామిడి కుమార్, నందిపేట సదానందంలు ఆయన వెంట పాల్గొన్నారు.

# అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. ఆదివారం జిల్లా పరిధిలోని కౌటాల, చింతలమనేపల్లి, బెజ్జూర్, సిర్పూర్ టీ, దహెగాం, పెంచికల్పేట్ మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ కేంద్రాలు మరియు పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా పోలీస్ బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. ఎన్నికల ముందు భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాపులు, ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వంతెనలు, బస్ స్టాండ్లు, గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనుమానాస్పద వస్తువులను గుర్తించే విధానం, భద్రతా ప్రోటోకాలు మరియు అత్యవసర స్పందన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, రూట్ మొబైల్ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు, ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. రెండు విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 862 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు జిల్లా తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని, జిల్లా పోలీసులు ఎన్నికల భద్రతాపై పూర్తి దృష్టి పెట్టినట్టు తెలిపారు.

## నూతన సర్పంచ్‌లను అభినందించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

మంచిర్యాల,డిసెంబర్ 13, ప్రభాతవార్త



మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని గెలిచిన సర్పంచులను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సన్మానించారు. ఇటీవల మంచిర్యాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన దొనబండ సర్పంచ్ బేతు రమాదేవి రవి, వెల్గనూర్ సర్పంచ్ మోరుపుటాల మానస తులసి, నాగ సముద్రం సర్పంచ్ నందుర్క సుగుణ, నంబాల సర్పంచ్ గోపే రాజమల్లు, లక్ష్మీపూర్ సర్పంచ్ సురమల్ల సౌజన్యలను సన్మానించి అభినందించారు. బిజెపి మద్దతుతో గెలిచి నంబాల ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బుద్దే వెంకటేష్‌ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నేతలు

**- మండలంలో సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం**

మందమర్రి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మందమర్రి మండలం వెంకటాపూర్, మామిడిగట్టు, పొన్నారం గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు కొట్టే సంపత్, మాసు సంతోష్, గజ్జె భానులకు మద్దతుగా ప్రచారం జరిగింది. మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు నిలయ మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శంకర్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏండి సుకూర్, నాయకులు ఎర్ర రాజు, ముదారపు శేఖర్, శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరాటి శంకర్, మాజీ సర్పంచ్ రామటీంకి దుర్గమ్మ, జాడి పోచమ్మ, పాయిరాల శ్రీనివాస్, అరుణ్ కుమ్మరి తిరుపతి, జుమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, తిరుపతి రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లక్షెట్టిపేట మండల నూతన సర్పంచ్,ఉప సర్పంచులను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి విజిత్

లక్షెట్టిపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మండే తిరుమలగణపతి సర్పంచ్‌గా విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో నూతన సర్పంచ్ మండే తిరుమల గణపతి, ఉప సర్పంచ్ పూదరి శ్రావణ్‌లను శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొట్టే ఓదేష్, దానిశెట్టి మల్లేష్, వేల్తపు శ్రీనివాస్, వేల్తపు శ్రీకర్, పోతరాజుల శ్రీధర్, పూదరి జీవన్,చిందం పవన్,ఆసంశెట్టి చంద్రమోళి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 15న జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ కాలనీలోని ముత్తు బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఎలైట్ పురుషులు, మహిళల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్, జిల్లా జనరల్ సెక్రటరి వేముర్ల మధులు శనివారం తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఆధార్, జనన ధృవీకరణ పత్రం, 2 ఫోటోలు తీసుకురావాలని అన్నారు. ఈనెల 31 నుండి జనవరి 6, 2026 వరకు ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో బీఎఫ్ఐ 9వ ఎలైట్ మెన్ అండ్ ఉమెన్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు దీనికి సంబంధించి మంచిర్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ఎంపికైన వారు 19,20,21 డిసెంబర్ 2025న షేక్‌పేట, హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలలో పాల్గొంటారని తెలిపారు. పురుషుల బరువు విభాగంలో 47-50 కిలోలు,50-55 కిలోలు, 55-60 కిలోలు, 60-65 కిలోలు, 65-70 కిలోలు, 70-75 కిలోలు, 75-80 కిలోలు, 80-85 కిలోలు, 85-90 కిలోలు, +90 కిలోలు, మహిళల బరువు విభాగంలో 45-48 కిలోలు, 51-54 కిలోలు,54-57 కిలోలు, 57-60 కిలోలు, 60-65 కిలోలు, 65-70, 70-75 కిలోలు, 75-80 కిలోలు, +80 కిలోలు పురుషులు, మహిళలు ఇద్దరికీ 1 జనవరి 1985 నుండి 31 డిసెంబర్ 2006 మధ్య జన్మించిన బాక్సర్లు అర్హులన్నారు. మున్సిపల్ జనన ధృవీకరణ పత్రం, పాఠశాల/కళాశాల వయస్సు ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటో,మెడికల్ సర్టిఫికేట్, హెపటైటిస్ బి,సి, హెచ్ఐవి సర్టిఫికేట్, వార్షిక వైద్య ఫిట్‌నెస్ సర్టిఫికెట్, గర్భధారణ ధృవీకరణ పత్రం సమర్పించాలని వారు పేర్కొన్నారు.

## ఆర్.కె 5 గనిలో ఘనంగా 56వ రక్షణ పక్షోత్సవాలు

**– సేఫ్టీ ఇన్‌స్పెక్షన్ బృందానికి ఘన స్వాగతం**

**– ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు, సీపీఆర్ డెమో**

నస్పూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 5 ఇంక్లైన్‌లో సందడి నెలకొంది. ఏజీఎం (సీఎంసీ) కార్పోరేట్, రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ వి. శ్రీనాథ్ నేతృత్వంలోని బృందం గనిని సందర్శించి తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా గని ఉద్యోగులు వారికి ఘన స్వాగతం పలికారు. రక్షణ పక్షోత్సవాల నేపథ్యంలో గని పరిసరాలను విద్యుత్ కాంతులతో, తోరణాలతో పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఇంచార్జ్ జీఎం కుర్మ రాజేందర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలోనే రక్షణ విషయంలో ఆర్.కె 5 గనికి ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. గతంలో రక్షణలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు, రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించిన ఘన చరిత్ర ఈ గని సొంతమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, గుర్తింపు సంఘం నాయకులు కొమురయ్య, ఏరియా రక్షణ అధికారి విజయ్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి హరికృష్ణ, తనిఖీ బృందం సభ్యులు, పిట్ సెక్రటరీ గునిగంటి నర్సింగరావు, ఇతర అధికారులు, మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



రక్షణ పక్షోత్సవాల్లో పాల్గొన్న సింగరేణి అధికారులు



సర్పంచ్ ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న జాదవ్ వసంత్‌రావు

## ఒకే ఇంట్లో సర్పంచ్, ఉప సర్పంచ్

**ఉట్నూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని లింగోజితండా గ్రామపంచాయతికి నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్, ఉపసర్పంచ్‌గా ఒకే ఇంట్లో ఎన్నిక కావడంతో చర్చనియంగా మారింది. వారికి శనివారం శ్రీ సేవా ఫౌండేషన్ చైర్మన్, లంబాడిలా ఐక్యవేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత్‌రావు, అధ్యక్షులు చవాన్ సేవాదాస్, కార్యదర్శి బానోత్ రవీందర్‌లు సర్పంచ్ జాదవ్ మాయ, ఉపసర్పంచ్ జాదవ్ హరినాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగురామన్న

## ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ మంత్రి

**నేరడిగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిన్నమ్మ భారతి బాయి శుక్రవారం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న శనివారం ఆదిలాబాద్ పట్టణంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ని పరామర్శించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మేనిఫెస్టోతో సర్పంచ్ అభ్యర్థి

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పిప్రి గ్రామ పంచాయతీ పరిధిలోని యువ సర్పంచ్ అభ్యర్థి రాజుల వంశీ మేనిఫెస్టోతో గ్రామంలో ముందుకు సాగుతున్నారు. మేనిఫెస్టోలో గ్రామ అభివృద్ధి వాడ వాడ లో చెత్త కుండీలను ఏర్పాటు చేయడం, వాడ వాడలను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారుస్తానని, త్రాగు నీరు పని చేయని పంపుసెట్‌లను రిపేర్ చేయిస్తానని, వాటర్ ట్యాంక్‌లను ప్రతి 45 రోజులకు ఒకసారి శుభ్రం చేయిస్తానని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను నిర్మాణం, ప్రతీ 2 వీదులకు కలిపి మినీ వాటర్ ట్యాంక్‌లను కట్టిస్తానని, త్రాగు నీరు సమస్యలను దూరం చేస్తానని, వీధి లైట్స్, స్ట్రీట్ లైట్స్ హై ఓల్టేజ్ ఏల్ఇడి బల్బులను అమరుస్తానని, పాడు అయిన బల్బులను వారంలోగా కొత్త వాటిని అమరుస్తానని. 24/7 గ్రామం మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని, గ్రామంలో నూతన విగ్రాహల ఏర్పాటుకు కృషి చేస్తానని, విద్యార్థులకు స్టడీ సపోర్ట్‌పాఠశాలలో డిజిటల్ బోర్డులు ఏర్పరచి కంప్యూటర్ క్లాస్లులు చెప్పించడానికి కృషి చేస్తానని, పాఠశాలలో మెరుగైన విద్య వసతులకు కృషి చేస్తానని, చదువుకునే వారికి గ్రంథాలయం ఏర్పాటుకి కృషి చేస్తానని, అన్ని రకాల పోటీ పరీక్షలకు పుస్తకాలను అందుబాటులో ఉండేటట్లు చూస్తానని, ఆర్మీ, పోలీస్‌లకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకి గ్రౌండ్ ఏర్పాటుకి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారు అందరికి పెన్షన్ వచ్చేల కృషి చేస్తానని, అర్హులైన వారికి ఇండ్లు అందేలా కృషి చేస్తానని మేనిఫెస్టోతో గ్రామంలో ముందుకు వెళుతున్నారు.

# పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు ఎన్నికల అధికారి చంద్రయ్య, సబ్ కలెక్టర్ మనోజ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌లో నేడు గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు జరుగుతాయని ఇందుకు అన్ని రిర్పాట్లు పూర్తి చేసినట్లు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. ఈ మేరకు బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్టిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు ఎన్నికల అధికారి చెంద్రయ్య పరిశీలించి ఎంపీడీవో ఆర్ మహేందర్, తహసీల్దార్ ఎల్ కృష్ణలకు పలు సూచనలు చేశారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది మధ్యాహ్నం 3 గంటలకే డిష్టి భ్యుషన్ కేంద్రం నుంచి ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో ఎన్నికల సామాగ్రీతో బయలు దేరి వెళ్లారు. డివిజన్‌లో మొత్తం సర్పంచ్ స్థానాలు 114, సర్పంచ్ అభ్యర్థులు, 334, ఏకగ్రీవం 2 గ్రామ పంచాయతీలు ఎన్నికలు జరగని గ్రామపంచాయతీ 1, ఏకగ్రీవ వార్డులు 111, పోలింగ్ కేంద్రాలు 996 ఎన్నికల జరిగే వార్డులు 873, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు 2001, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 30, ఎన్నికల సిబ్బంది 2630, పోలీస్ సిబ్బంది 761విధుల్లో చేరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. డివిజన్‌లోని బెల్లంపల్లి రూరల్, తాండూర్, కన్నెపల్లి, భీమిని, కాసిపేట, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఏది ఏమైనా సాయంత్రం ఐదు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**తాండూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో తాండూర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీలో చేపట్టిన ఏర్పాట్లను శనివారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, తదితర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల అధికారులు సిబ్బందికి ఎన్నికల నిబంధనలు, పోలింగ్ నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినా సిబ్బందిపై చర్యలు చూసుకోవడం జరుగుతుందన్నారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ ఎన్నికల అధికారి ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోత్స్న, సూపరింటెండెంట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు





## కష్టాల్లో సాయం చేసేవాడు సామాన్యుడైనా దేవుడి కంటే గొప్పవాడు

**- ద్వారక ఫౌండేషన్ చైర్మన్ పృథ్వి - రిమ్స్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం**

**ఆదిలాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

కష్టంలలో సాయం చేసేవాడు సామాన్యుడైనా దేవుడి కంటే గొప్పవాడని ద్వారక ఫౌండేషన్ చైర్మన్ పృథ్వి అన్నారు. హెమంత్ పటేల్ రాంనగర్ ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆయన సహాయంలో ద్వారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రిమ్స్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ద్వారక ఫౌండేషన్ చైర్మన్ పృథ్వి మాట్లాడుతూ తాము పేదవారికోసం అన్నదానం చేస్తున్నామని అన్నారు. దాతలు పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం చేయాలను కునే వారు తమకు సంప్రదిస్తే దాతల పేరుతో అన్నదానం చేస్తామని తెలిపారు. దాతలు 9666315362 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# జనరల్ మహిళకు రిజర్వ్ చేసినా, బీసీ మహిళకు టికెట్ ఇప్పించాను

**మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్‌ను బరిలో ఉంచాను - సీనియర్ కాంగ్రెస్ నేత గట్టు మురళీధర్ రావు**

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామ పంచాయతీ స్థానాన్ని జనరల్ మహిళకు రిజర్వ్ చేయడంతో ఇక్కడ తన భార్య గట్టు రమాదేవిని పోటీలో నిలబెట్టాలని గ్రామ పంచాయతీ ప్రజలు ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా కోరాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు మురళీధర్‌రావు అన్నారు. అచ్చలాపూర్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్న ఎన్నికల సభలో గట్టు మురళీధర్ రావు మాట్లాడారు. సర్పంచ్ అభ్యర్థిగా బీసీ మహిళ మారిశెట్టి స్రవంతి కి టికెట్ ఇప్పించి పోటీలో నిలబెట్టి ముఖ్యమంత్రి బీసీలకు ఇచ్చిన గౌరవాన్ని తాను నిలబెట్టానన్నారు. గ్రామ పంచాయతీలో అన్ని వర్గాల ప్రజల సహకారంతో స్రవంతి శ్రీనివాస్ గెలుపుకు వకృషి చ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అచ్చలాపూర్‌లో 1989 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు తాను నిలబెట్టిన వారే సర్పంచులుగా గెలిచారన్నారు. గతంలో తన భార్య గ్గట్టు రామాదేవి రెండు సార్లు, తాను ఒక సారి ఇక్కడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేసి సీసీ రోడ్ల నిర్మాణం, నల్ల వాగు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేసినట్లు మురళీధర్ రావు స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా భారీ సంఖ్యలో ప్రజలు కాంగ్రెస్ అభిమానులతో కలిసి మురళీధర్ రావు ర్యాలీ నిర్వహించారు.ఆశతో కాదు.. ఆశయంతో వస్తున్న.....మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్...అభివృద్ధి అంటే మాటలతో కాదు... చేతలతో చేసి చూపిస్తానని అచ్చలా పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ లో ఆమె మాట్లాడారు. నీతినిజాయతిగా ధర్మ బద్దంగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజలు, మహిళలు, యువకులు ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి బ్యాటు గుర్తుకు ఓటు వేసి, సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ ఓటర్లను కోరారు. ఈ ర్యాలీ లో భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కి బ్రహ్మ రథం పట్టారు. ఈ ర్యాలీ లో భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలింగ్ బాక్స్‌లను పరుశీలిస్తున్న అధికారులు



పోలింగ్ సామాగ్రి పంపిణికి సిద్ధం చేస్తున్న సిబ్బంది

# మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**జైపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలు మొదటిసారి మూడు విడతలుగా నిర్వహిస్తుంది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో మూడో విడత పోలింగ్ ఈ నెల 17న జరగనుంది. ఈ నేపథ్యంలో ఎం.పి.డి.ఓ కార్యాలయాలల్లో ఎన్నికల సామాగ్రి, పోలింగ్ బాక్స్‌లను పటిష్ట భద్రత మధ్య భద్ర పరిచారు. 17న జరిగే ఎన్నిక కోసం 16న ఎన్నికల సామాగ్రి ని పోలింగ్ సిబ్బందికి అందజేస్తారు. జైపూర్ మండలంలో 186 పోలింగ్ స్టేషన్‌లలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల కౌంటింగ్ చేసి, ఫలితాలు వెల్లడించుటకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల అభివృద్ధి అధికారి సత్య నారాయణ, రూరల్ వాటర్ సప్లయ్ డీ.ఈ విద్యాసాగర్, మండల పంచాయతీ అధికారి బాపు రావులు పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న ఏసిపి రవికుమార్

## ఎన్నికల బందోబస్తు పగడ్బందీగా నిర్వహించాలి

**- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**తాండూర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం జరిగే రెండో విడత సాధారణ పంచాయతీ ఎన్నికల బందోబస్తు పోలీసులు పకడ్బందీగా నిర్వహించాలనిబెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశించారు. తాండూర్ పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బందితో ఏసీపీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తు కోసం ఇద్దరు సిఐలు, పదిమంది ఎస్సైలు, 100 మంది పోలీసులు సాయుధ బలగాలు, ఫారెస్ట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి బందోబస్తు ఏర్పాట్లు, ఎన్నికల నిబంధనాలు ఏసీపీ వివరించారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ లోపు గుంపులుగా ఎవరు ఉండకూడదని, ఎన్నికల నిబంధనాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. విధుల్లో నిరక్ష్యం చేస్తే వారిపై చర్యలు తప్పని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య, లలిత, రామన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో కూడా తగ్గేదెలే..!

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

***మండల కేంద్రంలోని మహిళా వార్డ్ మెంబర్లు రాత్రి వేళల్లో కూడా ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. వారు కూడా ఒకసారి అవకాశం ఇస్తే మన వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అని హామీలతో ముందుకు సాగుతున్నారు.***



## ప్రచారరథాలతో మారు మ్రోగుతున్న బజార్‌హత్నూర్

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల నేపథ్యంలో అన్నీ గ్రామాలలో ప్రచారం జోరుగా సాగుతున్నాయి. ప్రచారంలో భాగంగా దేగామ, బజార్‌హత్నూర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జల్కే పాండురంగ్‌తో మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలచారి, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్, తెలంగాణ రాష్ట్ర రాజ్ గొండ్ సమితి అధ్యక్షుడు సోయం బాపూరావు, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య వీరందరూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చాలా ఏళ్లుగా రెండు లో లెవెల్ బ్రిడ్జిలు ఉన్నాయని, అవి వర్షాకాలంలో చాలా ఇబ్బందికరంగా మారుతున్నాయని, గ్రామస్తులు వారి దృష్టికి తీసుకురాగా, వెంటనే వారు స్పందించి ఎన్నికలు కాగానే ఇన్చార్జి మంత్రితో మాట్లాడి ఈ బ్రిడ్జిలు కట్టిస్తామని హామీ ఇచ్చారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

## లక్కారం సర్పంచ్ రేణుకను సన్మానించిన జాన్సన్‌నాయక్

**ఉట్నూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని లక్కారం గ్రామపంచాయతికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేణుకా జయచంద్రని శనివారం బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి భూక్యా జాన్సన్‌నాయక్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సర్పంచ్ రేణుకని సన్మానిస్తున్న జాన్సన్‌నాయక్



మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్‌కు వినతిపత్రం ఇస్తున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది

## ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందిని ఆన్ డ్యూటీగా పరిగనించాలి

**- సెక్యూరిటీ సిబ్బంది డీసీపీకి వినతి**

**బెల్లంపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

బెల్లంపల్లి డివిజన్‌లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందిని ఆన్ డ్యూటీగా పరిగనించాలని సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్‌ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. సెక్యూరిటీ సిబ్బంది సమస్య ను పరిష్కరించాలని కాసిపేట మండలంలో ఎన్నికల బందో బస్త్ విధుల్లో చేరిన సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది డీసీపీకి తెలిపారు. ఇందుకు వెంటనే స్పందించిన డీసీపీ భాస్కర్ ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఓడి మాస్టర్ ఇప్పిస్తానని సెక్యూరిటీ సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయితి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం

**జన్నారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి, దేవునిగూడెం గ్రామ పంచాయితి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు ఘన సన్మానం చేశారు. జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన అప్పాల జలపతి, వార్డు సభ్యులు పిల్లి మల్లయ్య సుజాత, జాజాల శ్రీలత లను మండల కేంద్రములోని రామ్ నగర్ కాలనీ వాసులు ఘనంగ సన్మానించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతు మాపై ఇంత నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో మమ్మల్ని ఆశీర్వదించినందుకు మీ అందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని, మీకు ఏం అవసరం వచ్చిన, మీ కాలనీలో ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా దేవునిగూడెం గ్రామ పంచాయితి ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ రామాటెంకి రాజేష్, ఉప సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులను సెకండరీ పాఠశాల ఆవరణలో గ్రామస్తులు సన్మానించారు. దేవునిగూడెం సర్పంచ్ రామటెంకి రాజేష్ మాట్లాడుతు గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు

**సారంగాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన (పిబిజిఆర్‌వై) మారుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది క్యాబినెట్ ఆమోదం పొందినది. ప్రస్తుత ఉపాధి హామీ 100 రోజులు గల పని దినాలను 120 రోజులుగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రోజు వారి వేతన కూలీ రూ. 297ను, రూ.307కు రోజువారి వేతన కూలిని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపాధి కూలీ హామీలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.




పోలింగ్ సామాగ్రితో ఎన్నికల సిబ్బంది, అధికారులు

## నేడే పోలింగ్...

**పెంచికల్ పేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి ఆల్బర్ట్, పరిశీలకులు సురేష్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి పంపిణి చేశారు. మండలంలోని 12 గ్రామపంచాయతీలకు 49 సర్పంచ్ అభ్యర్థులు, 102 వార్డులకు 233 మంది వార్డ్ అభ్యర్థులు పోటీపాడుతున్నారు. మొత్తం 102 పోలింగ్ కేంద్రలను ఏర్పాటు చేసినట్లుగా అయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భద్రత వ్యవస్థ పట్ల ప్రత్యేక దృష్టి సరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లుగా డిఎస్పీ వాహిదోద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, తహసీల్దార్ తిరుపతి, ఎస్సై అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



లింగాపూర్ సర్పంచ్‌కు సన్మానం చేస్తున్న మురారి గజ్వారే

## లింగాపూర్ గ్రామ పంచాయతీ ప్రథమ పౌరునికి సన్మానం

**లింగపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

లింగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఘనవిజయం సాధించిన గ్రామపంచాయతీ ప్రథమ పౌరులు జదావ్ శేఖర్. గ్రామపంచాయతీ అన్ని విధాలుగాల అభివృద్ధి చెందుటకు సరైన అభ్యర్థిని మన లింగాపూర్ ప్రజలు ఎన్నుకున్నారు, నిత్యం ప్రజల కోసం ఆలోచించే మన శేఖర్ సర్పంచ్ అని మురారి గజ్వారే కొన్ని యాడారు. అనంతరం జాదవ్ శేఖర్. సర్పంచ్ ను అదిలాబాద్ నుండి వచ్చి మురారి గజ్వారే సన్మానం చెయ్యడం జరిగింది. ఈకార్యక్రమంలో మురారి గజ్వారే. మగ్రే గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు ప్రారంభించాలి
## లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

**- మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**

**నేరడిగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

సోమవారం వరకు సోయా కొనుగోళ్లు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలో సొయా పంట కొనుగోలు చేయాలనీ రైతులు రోడ్డెక్కారు. రైతులకు మద్దతుగా మాజి ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బోథ్ మార్కెట్ యార్డులో ఉన్న దాదాపు 10వేల క్వింటల్ల సోయాను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ ఆందోళన చేశారు. కష్టపడి పండించిన పంటను ఎవరికి అమ్మాలో తెలియక రైతులందరు అయోమయంలో ఉన్నారని మరోవైపు కాటా చేసి లోడ్ చేయించి పంపించిన సొయాలను సైతం రంగు మారాయని తిరిగి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ తమ పంటను కొనుగోలు చేయకపోతే తమకు చావే దిక్కని వాపోతున్నారు. సోమవారం వరకు కొనుగోళ్లు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. చివరకు పోలీస్‌లు మార్కెట్ సెక్రటరీ నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# అయ్యప్ప సన్నిధానంలో సామూహిక హోమాలు

**శబరిమల మాజీ తంత్రి సుధీర్ నంబూద్రి ఆధ్వర్యంలో 18 కుండల యజ్ఞం - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు**

**నస్పూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

నస్పూర్ కాలనీలోని అయ్యప్ప సేవా సన్నిధానం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప స్వాములు సామూహికంగా నిర్వహించిన హోమ యజ్ఞాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గట్టు ప్రమోద్ శర్మ, పేరం రమేష్, అధ్యక్షుడు గోలి వజ్రవేలు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి కుమారస్వామిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. కేరళలోని శబరిమల ఆలయ మాజీ తంత్రి సుధీర్ నంబూద్రి ఈ కార్యక్రమానికి ముఖ్య అర్చకులుగా వ్యవహరించారు. ఆయన ప్రత్యక్ష పర్యవేక్షణలో 18 హోమ కుండములను ఏర్పాటు చేసి లక్ష్మీ గణపతి, కుమారస్వామి, అయ్యప్ప స్వాముల హోమ యజ్ఞాలను అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

అంతకుముందు ఉదయం వేద పండితులు ముత్యాల మహేష్ శర్మ, లక్ష్మీనారాయణ శర్మ, ఆనంద్ శర్మ, వంశీకృష్ణ, సాత్విక్ శర్మ, నరేశ్ శర్మ, రామ్మూర్తి శర్మ, ఫణికుమార్ శర్మల వేద మంత్రోచ్చారణల నడుమ అయ్యప్ప సేవా సన్నిధానంలోని శివలింగం, అయ్యప్ప స్వాములకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ హోమ యజ్ఞాల్లో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం పూసాల శ్రీధర్, పిల్లి రవిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి ఉపాధ్యక్షులు మగ్రి మొగిళి, రమణ, బలరాం, కోశాధికారి రాజేందర్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ నాయక్, కార్యదర్శులు సాంబశివరావు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇంటి గోడ... తప్పిన ప్రమాదం

**తాండూర్, ప్రభాతవార్త**



తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మేదరివాడకు చెందిన వినోదే సురేష్ ఇంటి గోడ శని వారం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. వంట గదిలో ఉన్న వస్తువులు దెబ్బతిన్నయని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణ చేసి తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**తాండూర్, ప్రభాతవార్త**



మండలంలోని 15 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఆదివారం జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల మండల సహాయ అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోత్స్న తెలిపారు. మండలంలో 144 పోలీస్ కేంద్రాలు, మూడు జోన్లు, ఆరు రూట్లు, 15 మంది రిటర్నింగ్ అధికారులు, 166 మంది అధికారులు, 245 మంది ఓపిఓలు, పోలింగ్ అధికారులు, స్టేజ్2 ఆర్వోలు మొత్తం 426 మందిని నియమించమన్నారు. పోలింగ్ కేంద్రాలు తరలిన ఎన్నికల సిబ్బంది....మండలంలో జరగనున్న రెండో విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు, తదితర సామాగ్రిని ఎన్నికల అధికారులు, సిబ్బంది సాయుధ పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. మండల సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోత్స్న పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తూ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 పరీక్ష కేంద్రాలు - 6196 మందికి గాను 4478 మంది హాజరు**

**కాగజ్‌నగర్ రూరల్ ,డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 24 పరీక్షా కేంద్రాల్లో శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు విద్యార్థులు పరీక్ష రాశారు. నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ రేపాల కృష్ణ పలు కేంద్రాలను పరిశీలించారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి 1290, నిర్మల్ జిల్లా నుంచి 1552, మంచిర్యాల జిల్లా నుంచి 1722 మంది, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి 1632 మంది మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6196 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4478 మంది విద్యార్థులు హాజరు, 1718 మంది గైర్హాజరైనట్లు కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ రేపాల కృష్ణ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల కోలాహలం కనిపించింది.



## పటిష్టమైన భద్రత వలయంలో స్థానిక ఎన్నికలు

**- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**

**వేమనపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలను పటిష్టమైన భద్రత వలయంలోనే నిర్వహిస్తున్నట్లు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి సిబ్బంది, భద్రత సిబ్బంది, ఎన్నికల సామాగ్రికి కేంద్రాన్ని నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 19 పోలింగ్ కేంద్రాలలో 13 సర్పంచ్ స్థానాలకు 118 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండల సరిహద్దుల్లో మహారాష్ట్ర ప్రాంతం ఉండడంతో ప్రాణహిత నది తీరం వెంట ఉన్న గ్రామాలలో పటిష్టమైన భద్రత బలగాలను ఏర్పాటు చేస్తూ దాంతోపాటు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రత సిబ్బందితో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు భద్రత దృష్ట్యా చెన్నూరు రూరల్ సిఐ బన్సిలాల్, చెన్నూర్ సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో 10 మంది సబ్ ఇన్స్పెక్టర్లను 200 పోలీస్ భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల సమయంలో మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో ఐదుగురి కంటే ఎక్కువమంది గూమి కూడా రాదని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి వివిధ రకాల పోలీస్ టీంలను ఏర్పాటు చేశామని ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని అన్నారు.



## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే

**సారంగాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

నిర్మల్ నియోజకవర్గంలో మొదటి విడత లక్ష్మణచందా, మామడ మండలాలలో సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులను, వార్డ్ సభ్యులను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మిగతా మండలాలలో కూడా బిజెపి బలపరిచిన సభ్యులను గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.